ఆదివారం 11 ఆగస్టు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపై ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





తెలంగాణపై ఏపీ సీఎం చంద్రబాబు ఫోకస్.. కోడలికి పార్టీ పగ్గాలు..? 2లో



మహిళలకు శుభవార్త.. ఆర్టీసీ కార్గోలో రాఖీలు.. 24 గంటల్లో చేరేలా చర్యలు.. 3లో



నీళ్లు అడిగిన భర్తను నిలువునా చంపేసింది.... తలను ఛిద్రం చేసి మెదడు బయటకు తీసి మరీ? 3లో



కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని సందర్శించిన ప్రధాని మోదీ.. బాధితులకు పరామర్శ 3లో

# యూఎస్ టూర్ చివరి రోజూ రేవంత్ బిజీ

## రాష్ట్రానికి కొనసాగుతున్న పెట్టుబడుల జాతర



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 10: అమెరికాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, గూగుల్ ప్రధాన కార్యాలయం, జొయిటిస్ కంపెనీని సీఎం సందర్శించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, హెల్త్ కేర్ రంగాల్లో పరస్పర సహకారంపై స్టాన్‌ఫోర్డ్ సెంటర్ ఫర్ బయోడిజైన్ సీనియర్ ప్రతినిధులతో రేవంత్ రెడ్డి బృందం చర్చించింది. కొత్తగా ఏర్పాటు చేయనున్న లైఫ్ సైన్సెస్, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల్లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.

స్టాన్‌ఫోర్డ్ ప్రతినిధులతో భేటీ : వీటిపై సానుకూలంగా స్పందించిన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులు, ప్రభుత్వానికి లేఖ సమర్పించారు. వైద్య పరికరాల పరిశ్రమ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న చొరవ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని స్టాన్‌ఫోర్డ్ ప్రతినిధులు అనురాగ్ మైరాల్, జోష్ మేకొవర్ పేర్కొన్నారు. కొత్త సంస్కరణలో తెలంగాణ భారత్‌లో ముందు వరసలో ఉందని సీఎం రేవంత్ రెడ్డి వారికి వివరించారు. స్టాన్‌ఫోర్డ్ వంటి గ్లోబల్ లీడర్ల భాగస్వామ్యంతో హెల్త్‌కేర్ రంగంలో అవసరమైన ఆధునిక నైపుణ్యం, పరిజ్ఞానాన్ని తెలంగాణ యువతకు అందించాలనే లక్ష్యంతో ఉన్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, స్టాన్‌ఫోర్డ్ భాగస్వామ్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా హెల్త్‌కేర్ రంగానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణలో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ శాటిలైట్ సెంటర్ ఏర్పాటును పరిశీలించాలని కోరారు. గూగుల్ క్యాంపస్ పర్యటన : కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఎలా వినియోగించుకోవచ్చుననే అనే అంశాలపై గూగుల్ ప్రతినిధులతో సీఎం చర్చించారు. ప్రముఖ అంతర్జాతీయ జంతు ఆరోగ్య సంస్థ జోయిటిస్ కంపెనీ ప్రతినిధులు కీత్ సర్‌బాగ్, అనిల్ రాఘవ్ తదితరులతో సీఎం రేవంత్ రెడ్డి బృందం చర్చించింది. హైదరాబాద్?లో తమ కెపాబులిటీ సెంటర్‌ను సెప్టెంబరులో విస్తరించనున్నట్లు జొయిటిస్ ప్రకటించింది.

**స్టైలిష్ లుక్‌లో సీఎం రేవంత్... యూఎస్ టూర్ మొత్తంలో ఇదే హైలెట్..!**

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 10: తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా.. సీఎం రేవంత్ రెడ్డి బృందం అమెరికాలో పర్యటిస్తోంది. పెద్ద పెద్ద కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతూ బిజీ బిజీగా గడుపుతున్న రేవంత్ రెడ్డి బృందం.. అమెరికాలో ఉన్న గొప్ప గొప్ప సంస్థలను కూడా సందర్శిస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఆపిల్, గూగుల్ సంస్థల హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించారు. అయితే.. టూర్‌లో అందరూ సూటూ బూటుతో కనిపించగా.. రేవంత్ మాత్రం తన సహజం లుక్‌లో అంటే చొక్కా, ప్యాంటుతోనే కనిపించారు. అయితే.. గూగుల్ హెడ్ క్వార్టర్స్ సందర్శించిన సమయంలో మాత్రం స్టైలిష్ లుక్‌లో దర్శనమిచ్చారు. టూర్ మొత్తంలో ఇదే హైలెట్ లుక్ అంటూ ఆయన అభిమానులు ఆ ఫోటోలు షేర్ చేస్తున్నారు.





## తెలంగాణలో వారికే రేషన్ కార్డులట

### అర్హతలపై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 10: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటివరకూ ఒక్క తెల్ల రేషన్ కార్డు జారీ చేయలేదని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక తెల్లరేషన్ కార్డులపై కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో రేషన్ కార్డుల పంపిణీకి అవసరమైన విధివిధానాలపై మంత్రులు చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహాలతో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. అనంతరం తెల్లరేషన్ కార్డుల పంపిణీకి అర్హతలపై కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 'పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి రూ.2 లక్షల గరిష్ట వార్షికాదాయం ఉన్న వారిని రేషన్ కార్డులకు అర్హులుగా భావిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో లక్ష రూపాయల వార్షిక ఆదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు, లేదా చెలక (మెట్టభూమి) 7.5 ఎకరాల లోపు ఉన్నవారినే ఎంపిక చేయాలనుకుంటున్నాం. రాష్ట్రంలో రేషన్ కార్డుల మంజూరుకు సక్సేనా కమిటీ సిఫారసులను పరిగణనలోకి తీసుకుంటాం. తెలంగాణలో ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులున్నాయి. మరో 10 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. త్వరలోనే విధివిధానాలు ఖరారు చేసి తెల్ల రేషన్ కార్డులకు అర్హతలను ప్రకటిస్తామని' మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.




## 'ఏక్ పేడ్ మాకే నామ్' ప్రధాని మోదీ పిలుపు

### తన తల్లిపేరిట మొక్కను నాటిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 10: ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన 'ఏక్ పేడ్ మాకే నామ్' పిలుపు మేరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలోని తన నివాసంలో తన మాతృమూర్తి పేరిట ఓ మొక్కను నాటారు. ప్రతి ఒక్కరూ ఈ స్ఫూర్తితో మొక్కలు నాటుతు.. అమ్మను గౌరవించుకోవాలని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. మొక్క నాటిన అనంతరం మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అమ్మ పేరుతో మొక్క నాటాలని, చెట్లు పెంచాలన్న ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందన్నారు.మన జీవితంలో అమ్మ తర్వాతే అన్ని.. కాబట్టి అమ్మ నవమాసాలు మోసి పెంచిన అమ్మకు జ్ఞాపకంగా గుర్తుగా అమ్మ గౌరవనికి గుర్తుగా ప్రతి ఒక వ్యక్తి చెట్టు నాటలని అమ్మ గౌరవాన్ని పెంచాలన్నది ప్రధాని మోదీ ఆలోచన అన్నారు. అమ్మ మనల్ని ఎలా పెంచి పెద్ద చేసిందో అదే తరహాలో నాటిన మొక్కను కూడా సంరక్షించి పెద్దగా చేసే వరకు కాపాడి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అమ్మ ప్రేరణ కావాలి అమ్మే ఒక స్ఫూర్తి కావాలన్నది మోదీ ఆకాంక్ష కాబట్టి అందరూ మొక్కలు నాటాలన్నారు.

## పంద్రాగస్టు నుంచి రూ.2 లక్షల పంట రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ

### మంత్రి పొన్నం ప్రభాకర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 10: రైతుల రెండు లక్షల రుణమాఫీలో భాగంగా ఈనెల 15 నుంచి పూర్తిస్థాయిలో మాఫీ చేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇప్పటికే 1,50,000 వరకు రుణమాఫీ చేశామని, రుణమాఫీ కాని వారు మండల వ్యవసాయ శాఖ అధికారికి వివరాలు ఇవ్వాలని కోరారు. మెట్ట ప్రాంతానికి వరప్రదాయిని గౌరవెల్లి ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తి చేసి వచ్చే పంటలోపు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందాలనుకునే వారికి తన కార్యాలయంలో ఉండే వారు సంపూర్ణ సహకారం అందిస్తారని తెలిపారు. సహకరిస్తారన్నారు. మహిళలకు స్త్రీ శక్తి పథకాలను ఉపయోగించుకొని మహిళా సాధికారత ఆర్థికవృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధి హామీలో పంట పొలాల చదును, రోడ్లు వేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుందన్నారు.

**అంబర్ పేట వంజరి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంజరి నాగరాజు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ప్రేమ్ నగర్ నిర్వహించిన వేడుకల్లో వంజరి సంఘం నాయకులు డొరె గంగరాజు, వారె బాలకృష్ణ, అముద నర్సింహ్మ, ఎంకె రాజు, పోత్నకు నాగరాజు తదితరులు హాజరై నాగరాజు తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.**

**- ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట , ఆగస్టు 10**



## 'హర్ ఘర్ తిరంగా'...ప్రతి ఇంటా జాతీయ జెండా రెపరెపలాడాలి

### ఏడెల్లి అజయ్ కుమార్




ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట , ఆగస్టు 10: పంద్రాగస్టు నేపథ్యంలో 'హర్ ఘర్ తిరంగా' పేరిట బీజేపీ ప్రచార కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా శనివారం గోల్నాక డివిజన్ అధ్యక్షులు మూల రవీందర్ గౌడ్ అధ్యక్షతన గంగానగర్ కమ్యూనిటీ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ జాయింట్ కన్వీనర్ ఎడెల్లి అజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.... ప్రధాని మోదీ పిలుపు మేరకు పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగుర వేయాలని అన్నారు. జాతీయ పతాకంతో సెల్ఫీ దిగి.. ఆ చిత్రాన్ని హర్ ఘర్ తిరంగా.కామ్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేసరి నర్సింగరావు యాదవ్, ఆర్కె రామచందర్, ఆర్ వి ఎల్ రమేష్, ఎం కృష్ణంరాజు, మహమ్మద్ సలీం, జంగయ్య, ఎస్ శ్రీధర్ గౌడ్, ఎస్ రాజేష్, బి. ఈశ్వరరావు, ఎం. శంకర్, గాజుల గోపాల్, కే.సతీష్, ప్రశాంత్ దుబే, అనిల్ కుమార్, బద్రి, దాస్, వంశీకృష్ణ, అరుణ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, రాకేష్, రాము, కృష్ణ, హనుమంత రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో జర్నలిస్ట్ ఆత్మహత్య, కూతురుకు ఉరేసి తానూ సూసైడ్?





ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, ఆగస్టు 10: నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే ఓ యువ జర్నలిస్ట్? అర్థాంతరంగా తనువు చాలించాడు. తొమ్మిదేళ్ల తన కూతురుకు ఉరేసి, తానూ ఉరి పెట్టుకుని చనిపోయాడు. తన వ్యక్తిగత ఆఫీస్?రూమ్?లో ఇంతటి దారుణానికి పాల్పడగా, ఓరుగల్లు జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన గట్టికొప్పుల యుగంధర్ రెడ్డి అలియాస్? యోగి (38) కెమెరా మెన్ గా మీడియాలోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆయనకు భార్య స్వప్న, కూతురు ఆద్యా రెడ్డి(9) ఉన్నారు. కాగా ఓ ప్రముఖ యూ ట్యూబ్‌ఛానల్లో స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేసిన యోగి.. రెండు నెలల నుంచి ఖాళీగా ఉంటున్నాడు. ఈ క్రమంలోనే కొద్దిరోజుల కిందట హనుమకొండ బాల సముద్రంలోని ఏకశిలా పార్కు ఎదురుగా ఓ ఇంట్లో రూమ్ అద్దెకు తీసుకుని తన సొంతంగా ఆఫీస్‌రన్ చేస్తున్నాడు.

నక్కలగుట్టలోని ఓ ప్రైవేటు స్కూల్ లో నాలుగో తరగతి చదువుతున్న తన కూతురు ఆద్యాను శుక్రవారం ఉదయం యోగి బయటకు తీసుకుని వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి చేరకపోవడంతో స్వప్న వారికి చాలాసార్లు ఫోన్‌ట్రై చేసింది. కానీ లిఫ్ట్ చేయకపోవడంతో స్వప్న యోగితో కలిసి ఉండే మిత్రులకు ఫోన్?చేసి సమాచారం ఇచ్చింది. ఆ తరువాత సాయంత్రం సమయంలో ఆఫీస్‌కు వెళ్లినట్టు తెలుసుకుని అక్కడికి వెళ్లి చూడగా.. అప్పటికే ఆఫీస్‌కు డోర్ వేసి కనిపించింది. కిటికీలోంచి చూడటంతో యోగి, మరో వైపు ఆద్యా చీరకు ఉరి వేసుకుని కనిపించడంతో వాళ్లంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు.

మిగతా..2లో



## సీతారామ ప్రాజెక్టు'పై.. నీటిపారుదల అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 10: సీతారామ ప్రాజెక్టు పై నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో అత్యవసర సమీక్షను నిర్వహించారు.సీతారామ ప్రాజెక్ట్ పూర్తయినందున.. ప్రాజెక్టును ప్రారంభించేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. అయితే ఈ నెల ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నారు. అందువల్ల నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఈఎన్సీ మరియు ఇంజనీర్లతో మంత్రి సమావేశాన్ని నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులు, ప్రారంభోత్సవ ఏర్పాట్లపై అధికారులతో ఉత్తమ్ చర్చించారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాలి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

# పంచాయితీల నిధుల విషయం.. ఏపీ డిప్యూటీ సీఎం కీలక నిర్ణయం

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , ఆగస్టు 10: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పంచాయితీలకు అందించే నిధుల విషయంలో కీలక ప్రకటన చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం ఖర్చుల కోసం ఏటా ప్రభుత్వం చిన్న గ్రామ పంచాయతీలకు రూ.100, పెద్ద గ్రామ పంచాయతీలకు రూ.250 ఇచ్చేదని.. గత 34 సంవత్సరాలుగా ప్రభుత్వం ఇంతే మొత్తంలో నిధులు ఇచ్చేదని పవన్ తెలిపారు. అయితే తాజాగా పవన్ కళ్యాణ్ ఆ మొత్తాన్ని భారీ స్థాయిలో పెంచారు. మేజర్ గ్రామ పంచాయతీలకు రూ.25 వేలు, మైనర్ గ్రామ పంచాయతీలకు రూ.10 వేల రూపాయలు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని పంచాయతీ రాజ్ శాఖకు ఆదేశాలు జారీ చేశారు.





# తెలంగాణపై ఏపీ సీఎం చంద్రబాబు ఫోకస్.. కోడలికి పార్టీ పగ్గాలు..!?




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 10: ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు.. తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఏపీలో జనసేన, బీజేపీతో జట్టు కట్టి.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించిన చంద్రబాబు.. ఇప్పుడు తెలంగాణలో కనుమరుగైన టీడీపీని మరోసారి వెలుగులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు షురూ చేశారు. ఏపీ ఎన్నికల తర్వాత సీఎం హోదాలో తెలంగాణకు వచ్చిన చంద్రబాబుకు.. ఘన స్వాగతం లభించింది. బేగంపేట విమానాశ్రయం నుంచి తన నివాసం వరకు బైక్ ర్యాలీతో తెలుగు తమ్ముళ్లు స్వాగతం పలికారు. గతంలో టీడీపీలో పని చేసి.. ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న కాంగ్రెస్ నేతలు కూడా ఆయనను వ్యక్తిగతంగా వెళ్లి కలవటం గమనార్హం. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి రావటంతో.. తెలంగాణలో ఉన్న టీడీపీ మద్దతుదారులు కూడా యాక్టీవ్ అయ్యారు. ఇదే అనువైన సమయంగా భావిస్తున్న చంద్రబాబు.. తమ పార్టీని బలోపేతం చేసేందుకు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలోనే.. శనివారం (ఆగస్టు 10న) హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. తెలంగాణ టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో.. జిల్లాల వారీగా సభ్యత్వ నమోదు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ, బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ కమిటీలు వేయడంపై నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

వీటన్నింటితో పాటు.. తెలంగాణలో పార్టీని మరోసారి వెలుగులోకి తీసుకొచ్చేందుకు.. సత్తా ఉన్న నేతను టీటీడీపీ కొత్త అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే.. కొత్త అధ్యక్షున్ని ఎంపిక చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే.. టీటీడీపీ అధ్యక్షుడి బరిలో సీనియర్ నేతలు అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నరసింహులు, సామా భూపాల్ రెడ్డి, నందమూరి సుహాసిని, కాట్రగడ్డ ప్రసూన ఉన్నట్లు తెలుస్తోంది.

అయితే.. తెలంగాణ పార్టీ పగ్గాలను తన కోడలికే ఇస్తారని సోషల్ మీడియాలో చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. బాబు అరెస్టయిన సమయంలో ఏపీలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన ఆయన కోడలు నారా బ్రాహ్మణికే పార్టీ పగ్గాలు అప్పజెప్పనున్నారంటూ తెగ ప్రచారం జరిగింది. అయితే.. నిజానికి అధ్యక్ష బరిలో ఉన్నది.. బాబుకు కోడలి వరస అయ్యే నందమూరి సుహాసిని. ఆమెకు పార్టీ అధ్యక్షురాలి బాధ్యతలు అప్పజెప్పే అవకాశాలు ఉండగా.. శ్రేణులు మాత్రం బ్రాహ్మణికి ఇస్తారని ప్రచారం చేశారు. పార్టీలోని సీనియర్ నేతలకు పగ్గాలు అప్పజెప్తుతారా.. లేదా కోడలికే ఇస్తారా అన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# నా ఇంటిలో ఒక విచిత్రం.. నా కుటుంబమే నాపై దాడి..ఏపీ ఎమ్మెల్సీ దువ్వాడ



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , ఆగస్టు 10: ఏపీ శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇంటి గొడవలు రచ్చకెక్కాయి.. గత రెండు రోజులుగా ఆయన ఇంటి దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. ఇక, శుక్రవారం రాత్రి నుంచి ఇప్పటి వరకు ఆయన ఇంటి దగ్గరే బైఠాయించారు వైసీపీ జెడ్పీటీసీ, శ్రీనివాస్ భార్య దువ్వాడ వాణి, కూతురు హైందవి.. అయితే, రాత్రి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.. ఓ దశలో దాడికి కూడా ప్రయత్నం జరిగింది.. అయితే, నా ఇంటిలో ఒక విచిత్ర పరిస్థితి.. నా కుటుంబమే నాపై దాడి చేస్తోంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్.. ఈ రోజు మీడియాతో మాట్లాడిన ఆయన.. కుటుంబ వ్యవస్థలో భర్త నిర్ణయానికి భార్య కట్టుబడి ఉండాలి.. కానీ, వాణికి రాజకీయ ఆకాంక్ష ఎక్కువ.. మైన్‌ను తన పేరు మీద మార్చాలని వాణి ఒత్తిడి చేసేది.. క్వారీ వద్దకు వెళ్లి డబ్బులన్నీ తనకే ఇవ్వాలంటూ రచ్చ చేసిది అన్నారు.. నేటికి రెండేళ్లుగా రకరకాల విషయాలు బయటకు వస్తున్నాయి. ఎన్నికల తర్వాత మరో రకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు దువ్వాడ.. సామాన్య స్థాయి నుంచి ఎదిగాను. 25 ఏళ్లలో ఒక్కరోజు వ్యక్తిగత పనులకు సమయం కేటాయించలేదు. అధికారం ఉన్నా లేకున్నా నేను ప్రజా సేవలో ఉన్నాను అన్నారు. నా రాజకీయ జీవితంలో కుటుంబాన్ని మిస్ అయ్యాను. కానీ, భర్త నిర్ణయాన్ని భార్యలు వింటారు.. నా ఇంటిలో ఒక విచిత్రం అన్నారు.. నేనేమీ స్థితి మంతుడుని కాను. అయినా.. 30 ఏళ్లలో నా కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడాను. విచ్చల విడిగా డబ్బు సంపాదించిన రోజులు, డీజిల్ కి డబ్బులు లేని రోజులు చూశాను అన్నారు. ఇద్దరు బిడ్డలకు డాక్టర్ చదివించాను. నా ఆశయం కోసం పనిచేస్తున్నాను.. నా చేతికి అవినీతి మరక అంటలేదు.. నేను ఎవరి దగ్గర రూపాయి ఆశించలేదు. ఇంత చేస్తే.. నాకు జరిగింది హైడ్రామా. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అహం , ఈర్ష్య, ద్వేశంతో నా భార్య నలిగిపోయిందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు..

# డిసైడ్ అయ్యా.. ఇక దువ్వాడ శ్రీనుతోనే నా లైఫ్ : దివ్వెల మాధురి స్ట్రాంగ్ రియాక్షన్



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , ఆగస్టు 10: వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో రేగిన చిచ్చు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నది. దివ్వెల మాధురి అనే మహిళతో సంబంధం పెట్టుకుని తమను వదిలేశారని దువ్వాడ శ్రీనివాస్ కుమార్తెలు ఆందోళన చేయడం ఇప్పుడు పెద్ద దుమారం రేగింది. దీంతో దువ్వాడ శ్రీనివాస్ వల్ల తమ పరువు పోతుందని.. ఆయన టెక్కలి వదిలి వెళ్లిపోవాలని ఆయన భార్య వాణి డిమాండ్ చేశారు. ఈ క్రమంలో తనపై వస్తున్న ఆరోపణలపై దివ్వెల మాధురి కూడా స్పందించారు. దువ్వాడ శ్రీనివాస్‌ను తాను ట్రాప్ చేయలేదని దివ్వెల మాధురి స్పష్టం చేశారు. తననే దువ్వాడ శ్రీనివాస్ సతీమణి వాణి రాజకీయంగా తనను ట్రాప్ చేసిందని ఆరోపించారు. ఎమ్మెల్యే టికెట్ పొందడం కోసం తనను పావుగా వాడుకుందని తెలిపారు. వాణినే తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చారని.. ఇప్పుడు తానెవరో తెలియదని అంటుందని విమర్శించారు. దువ్వాడ శ్రీనివాస్‌కు, వాణికి మధ్య ఏవైనా విబేధాలు ఉంటే వారే మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. వాణి మాటలు పట్టుకుని అనవసరంగా తనను ఇందులోకి లాగొద్దని విజ్ఞప్తి చేశారు. తనపై రెండేళ్లుగా ఇలాంటి ఆరోపణలే చేస్తున్నారని దివ్వెల మాధురి మండిపడ్డారు. కుటుంబంలో ఏవైనా విబేధాలు ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలని.. లేదంటే కోర్టుకు వెళ్లి తేల్చుకోవాలని సూచించారు. తనకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారని.. ఇలాంటి ఆరోపణలు వస్తే వాళ్ల భవిష్యత్తు ఏం కావాలని ప్రశ్నించారు. ఇలాంటి ఆరోపణల కారణంగానే తన కుటుంబానికి, భర్తకు దూరమయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన మచ్చ ఎప్పటికీ పోదని.. అందుకే దువ్వాడ శ్రీనివాస్‌తోనే ఉండాలని నిర్ణయించుకున్నా అని చెప్పారు.

# వరంగల్‌లో జర్నలిస్ట్ ఆత్మహత్య, కూతురుకు ఉరేసి తానూ సూసైడ్?



(మొదటి పేజీ తరువాయి)

వెంటనే తలుపులు తొలగించి యోగి, ఆద్యాను కిందికి దించి చూడగా, అప్పటికే యోగి ప్రాణాలు కోల్పోయి కనిపించాడు. ఆద్యా కొన ఊపిరితో ఉన్నట్టు గ్రహించి, హుటాహుటిన బాలసముద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన డాక్టర్లు చిన్నారి కూడా మరణించినట్లు నిర్ధారించారు.

**కూతురంటే ప్రాణం..!**

యోగి రెడ్డికి తన కూతురంటే ఎంతో ప్రేమ. ఆద్యా కూడా తండ్రి అడుగుజాడల్లోనే మెదులుతూ వస్తోంది. ప్రతి విషయంలోనూ తండ్రినే ఫాలో అయ్యేది. ఈ క్రమంలోనే ఇద్దరి మనస్తత్వం కూడా ఒకేలా ఉండేదని వారి సన్నిహితులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే దాదాపు రెండు నెలల కిందట యూ ట్యూబ్? ఛానల్? లో ఉద్యోగం మానేసిన యోగి.. ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. ఈ క్రమంలోనే ఇతర ఛానల్స్? లో ప్రయత్నాలు చేస్తున్నాడు. కాగా ఓ వైపు ఇంటి అద్దె భారం, మరో వైపు ప్రస్తుతం వేతనం లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తాను ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తాను చనిపోతే తాను ప్రాణంగా చూసుకునే కూతురు ఆద్యా రెడ్డి భవిష్యత్తు ఎలా ఉంటుందోనని భయపడి పోయిన యోగి.. ముందుగా కూతురుకు ఉరివేశాడు. ఆ తరువాత ఆయనా అదే చీరతో ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు.

**అనతికాలంలోనే ఫైర్‌ఉన్న జర్నలిస్ట్‌గా..**

కొంతకాలం వివిధ మీడియా సంస్థల్లో కెమెరా మెన్‌గా పనిచేశాడు యోగి. ఆ తరువాత ఓ పేరు గాంచిన యూట్యూబ్? ఛానల్ లో స్టాఫ్ రిపోర్టర్ గా చేరాడు. ఈ క్రమంలోనే ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు, విద్యా, వైద్య రంగాలు, తదితర సామాజిక సమస్యలపై తనదైన శైలిలో గళం విప్పేవాడు. దీంతో అనతికాలంలోనే ఓరుగల్లు జర్నలిస్టుల్లో తనకూ ఓ గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వ్యక్తిగా జనాల్లోనూ మంచి పేరు సంపాదించాడు. సీనియర్ జర్నలిస్టుల ప్రశంసలు కూడా అందుకున్నాడు.

**స్వగ్రామంలో అంత్యక్రియలు**

యోగి కుటుంబంతో కలిసి బాలసముద్రంలోని ఓ అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఆయన మరణించిన విషయం తెలిసిన తరువాత ఇంటి యజమానులు అక్కడ అంత్యక్రియలు నిర్వహించుకునేందుకు నిరాకరించారు. వారి ఇంట్లో ఓ శుభకార్యం ఉండటంతో అంత్యక్రియలకు అభ్యంతరం చెప్పినట్లు తెలిసింది. కాగా శనివారం ఉదయం పోస్టుమార్టం అనంతరం యోగి, ఆద్యా రెడ్డి డెడ్? బాడీలను బాలసముద్రంలోని వరంగల్ ప్రెస్ క్లబ్? కు తరలించారు. అక్కడ జర్నలిస్టులంతా నివాళులర్పించిన అనంతరం యోగి స్వగ్రామం జనగామ జిల్లా వనపర్తి గ్రామానికి తీసుకెళ్లారు. కాగా సాటి జర్నలిస్టుల అశ్రు నయనాల నడుమ యోగి, ఆయన కూతురు ఆద్యారెడ్డి అంతిమ యాత్ర నిర్వహించారు.

**తీవ్ర విషాదంలో జర్నలిస్ట్ లోకం**

అందరితో కలివిడిగా ఉండే జర్నలిస్ట్ యోగి.. అర్థాంతరంగా తనువు చాలించడంతో ఓరుగల్లు జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కాగా ఆర్థిక ఇబ్బందుల వల్లే యోగిలాంటి నిఖార్సైన జర్నలిస్ట్ ప్రాణాలు కోల్పోయాడని, ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలవకపోవడం కూడా యోగి ఆత్మహత్యకు కారణమని వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు ఇళ్లు, ప్లాట్లు ఇస్తామని నమ్మిస్తూ వస్తున్న ప్రభుత్వాలు.. జర్నలిస్టుల ఆకలి చావులకు కారణమవుతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే ఎంతో మంది జర్నలిస్టులు గూడు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇకనైనా ప్రభుత్వం కలగ జేసుకుని వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# జగనన్న దువ్వాడ శ్రీనును సస్పెండ్ చేయండి.. మళ్లీ ఆందోళన మొదలుపెట్టిన వాణి



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , ఆగస్టు 10: వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇంటి ముందు మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టెక్కలిలోని దువ్వాడ ఇంటికి శనివారం మధ్యాహ్నం వాణి, ఆమె కూతురు హైంధవి వచ్చారు. వారిని లోపలికి అనుమతించకపోవడంతో ఇంటి ముందే బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా దువ్వాడ ఫ్యామిలీపై వాణి నిప్పులు చెరిగారు.తన గురించి దువ్వాడ శ్రీనివాస్ నీచంగా మాట్లాడటం సబబేనా అని వాణి ప్రశ్నించారు. ఎలాంటి వాళ్లను జగన్ పార్టీలో ఎలా ఉంచుకుంటారని ప్రశ్నించారు. దువ్వాడను వెంటనే ఎమ్మెల్సీగా సస్పెండ్ చేయాలని, పార్టీ నుంచి బహిష్కరించాలని జగనన్న కోరుతున్నా అని అన్నారు. దీనిపై వైసీపీ కచ్చితంగా ఆలోచించాలని.. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దువ్వాడ శ్రీను తల్లి లీలావతి వ్యాఖ్యలపైనా వాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. లీలావతి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మేం ఎవరితో మందు తాగామో ఆమే చెప్పాలని డిమాండ్ చేశారు. తన గురించి నీచంగా మాట్లాడటం సబబేనా అని ప్రశ్నించారు. తన డబ్బులతోనే దువ్వాడ ఎదిగారని ఆమె అన్నారు. తన ఆస్తులను తనకు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. లీలావతిని దువ్వాడ అమ్మా అని పిలవరని.. తల్లీకొడుకుకు అస్సలు పడదని సంచలన వ్యాఖ్యలు చేశారు. మాధురి టెక్కలిలో ఎలా తిరుగుతుందో చూస్తామని హెచ్చరించారు. దువ్వాడ వల్ల తమ కుటుంబం, సొసైటీ ఇబ్బంది పడుతుందని అన్నారు. అందుకే దువ్వాడను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.లీలావతి అబద్ధాలు చెబుతున్నారని హైంధవి కూడా ఆరోపించారు.

# సిసోడియాకి మేం బెయిల్ ఇచ్చామా..? కవితకు ఇవ్వడానికి: బండి సంజయ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 10: కవిత బెయిల్ కు బీజేపీకి ఏం సంబంధం?.. సిసోడియాకు బెయిల్ వస్తే%ొ% బీజేపీకి సంబంధముందా? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సీరియస్ అయ్యారు. కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదని.. బీజేపీ స్టేట్ ఆఫీస్ లో మీడియాతో చిట్ చాట్ లో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉందన్నారు. కేటీఆర్ చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసన్నారు. నాతోసహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించిన, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదని గుర్తు చేశారు. రేవంత్ పై నమ్మకం పోయిన రోజు నుండి కాంగ్రెస్ తో జరగబోయేది యుద్ధమే అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనా బీజేపీ ధాటికి తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తామన్నారు. బీఆర్ఎస్ తో బీజేపీ చర్చలు ఫేక్ న్యూస్ అని తెలిపారు. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అన్నారు. నిజాయితీగా పనిచేసే ఐఏఎస్ లకూ నేటికీ పోస్టింగ్ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కు కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ కు తేడా లేకుండా పోయిందని కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఇల్లు పీకి పందిరి వేసిన చందంగా ఉంది కేసీఆర్ నిర్వాకం..మంత్రి పొంగులేటి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 10: ఎనకట ఒకడు ఉన్న ఇల్లు పీకి పందిరి వేసినట్టుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పనితనం కూడా అలాగే ఉందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. తన పుట్టినిల్లు అయిన చింత మడక గ్రామంలో సిఎం హోదాలో ఐదేళ్ల క్రితం డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తానని పేదోళ్ల ఇండ్లన్నీ కూల్చి వేసి ఇప్పటివరకు వారికి నిలువ నీడ లేకుండా చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి దశ దిశ చూపిస్తా అని ప్రగల్భాలు పలికిన ఆయన ఉన్న ఊరోళ్లకే పంగ నామాలు పెట్టారని విమర్శించారు."చింతమడకలో ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మించి ఇస్తానని 22 జులై 2019 లో ఆర్భాటంగా ప్రకటించారు. పెద్ద సారు చేసిన ప్రకటనను నమ్మి తమ ఇళ్లను, గుడిసెలను అక్కడి నిరుపేదలు సర్కారుకు అప్పగించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం వాటిని కూల్చివేశారు. ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటన మేరకు లబ్ధిదారులను గుర్తించి 1909 ఇళ్లను అధికారులు మంజూరు చేశారు. కానీ 1215 ఇళ్ల ను నిర్మించడానికి మాత్రమే కాంట్రాక్టర్లు ఒప్పందం చేసుకున్నారు. 694 ఇళ్లకు అగ్రిమెంట్ జరగలేదు, నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు, గత ఏడాది డిసెంబర్ నాటికి నాలుగు సంవత్సరాల లో 1103 ఇళ్ల ను మాత్రమే పూర్తి చేశారు. ఇంకా 148 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని అన్నారు.

# మహిళలకు శుభవార్త.. ఆర్టీసీ కార్గోలో రాఖీలు.. 24 గంటల్లో చేరేలా చర్యలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 10: ఈ నెల 19వ తేదీన రాఖీ పండుగ నేపథ్యంలో టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. రాఖీ పండుగకు నాలుగైదు రోజుల ముందు నుంచి కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లు తెరిచేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న తమ సోదరులకు సోదరీమణులు రాఖీలు పంపేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. రాఖీలతో పాటు స్వీట్ బాక్సులు, బహుమతులు, ఇతర సామగ్రిని కూడా పంపే అవకాశం కల్పించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు రాఖీలను పంపించుకోవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం అన్ని బస్టాండ్లలోని కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్గో సెంటర్లలో బుక్ చేసిన 24 గంటల్లోనే రాఖీలను డెలివరీ చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్గో అధికారులు కౌంటర్లు తెరవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, రాఖీల రవాణా ధర ఇంకా ఖరారు కాకపోవడంతో ఉన్నతాధికారుల అనుమతి కోసం వేచి ఉన్నారు. రాఖీల రవాణకు సంబంధించిన ధరల విషయంలో సోమవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని సందర్శించిన ప్రధాని మోదీ.. బాధితులకు పరామర్శ

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

ఇయ్యాల్టి న్యూస్, కేరళ, ఆగస్టు 10: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేరళలో పర్యటించారు. వయనాడ్ జిల్లాలో ప్రకృతి ప్రకోపానికి తుడిచిపెట్టుకుపోయిన ప్రాంతాల్లో మోదీ పర్యటించారు.తాజాగా కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని మోదీ సందర్శించారు. అక్కడ సాగుతున్న సహాయక చర్యలు, బాధితుల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శనివారం ఉదయం ప్రత్యేక విమానంలో కన్నూరు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి వయనాడ్ చేరుకున్నారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్ర మంత్రి సురేశ్ గోపితో కలిసి కొండచరియలు వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేపట్టారు. హెలికాప్టర్ ద్వారా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.





## మోగోళ్లంతా దొంగతనాలు చేస్తారు..ఆడోళ్లంతా అమ్ముకొస్తారు...ఎక్కడంటే.?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 10: దోపిడీలు, దొంగతనాలకు కేరాఫ్ అడ్రస్ ఆ ఊరు. ఆ ఊరిలో ఉన్న మగవాళ్ళంతా దొంగతనాలు చేసుకొని వస్తే ఆడవాళ్లు ఆ సొమ్మును విక్రయిస్తుంటారు. వీళ్లంతా కరుడుగట్టిన దొంగలు, దొంగతనాలలో ఎప్పటికప్పుడు ఆరి తేరుతుంటారు. అలాంటి ఆ ఊర్లకు వెళ్ళాలంటేనే పోలీసులకు సాధ్యం కాదు. ఇదేదో సినిమా స్టోరీలా అనిపిస్తుంది కదూ, కానీ ఇది నిజం. మధ్యప్రదేశ్లోని ధార్ జిల్లాలో ఉన్న పలు గ్రామాలు అవి. రాచకొండ పోలీసులు ఈ ధార్ గ్యాంగ్‌లో ఓ సభ్యుని అరెస్టు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ముంబైలోని ఏ డి జెల్లర్స్ పలు రకాల డిజైన్లతో ఆభరణాలను తయారు చేసి వాటిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్న జ్యువెలరీ షాపులకు విక్రయిస్తుంటారు. ఈ జ్యువెలర్స్‌కి సంబంధించిన ఒక ఉద్యోగి ఆ బంగారు ఆభరణాలను తీసుకొని వచ్చి,



ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఉన్న పలు జ్యువెలరీ షాపులకు సరఫరా చేస్తాడు. ఇది గత కొన్ని నెలలుగా జరుగుతుంది. ఈ క్రమంలో గత నెల 27వ తేదీన ఈ ఏడి జ్యువెలరీకి సంబంధించిన ఉద్యోగి, సుమారు 2 కిలోలకు పైగా బరువు ఉన్న బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగుతో విజయవాడకు బయలుదేరాడు. ముంబైలో ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు ఎక్కిన అతను, చౌటుప్పల్ మండలంలోని ధర్మోజి గూడెం దగ్గర ఉన్న హొటల్ దగ్గర టిఫన్ కోసం బస్సు ఆగడంతో దిగాడు. బంగారు ఆభరణాలతో ఉన్న బ్యాగ్‌ను సీటు కింద ఉంచి దిగాడు. టీ తాగడానికి కిందికి వచ్చి 20 నిమిషాల తర్వాత మళ్లీ బస్సులోకి వెళ్ళాడు. బస్సులో తను పెట్టిన బ్యాగు కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగు చోరీకి గురైందని ఫిర్యాదు రావడంతో నాలుగు టీమ్లను ఏర్పాటు చేశారు. ఈ బంగారు ఆభరణాలకు సంబంధించి పక్కా సమాచారం ఉన్నవాళ్లే ఈ చోరీ చేసి ఉంటారని పోలీసులు అనుమానించారు. అలాంటి వాళ్ళ కోసం గాలింపు చేయడం మొదలుపెట్టారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఇలాంటి చోరీలకు పాల్పడే ముఠాల కోసం గాలించారు. చివరకు మధ్యప్రదేశ్లోని ధార్ జిల్లాకు చెందిన ముఠా ఈ దోపిడీ చేసిందని గుర్తించారు.

## నీళ్లు అడిగిన భర్తను నిలువునా చంపేసింది.... తలను చిద్రం చేసి మెదడు బయటకు తీసి మరీ..?

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 10: నీళ్ళు అడిగిన విషయంలో గొడవలు రావడంతో ఓ మహిళ తన భర్త తలపై ఇటుకతో కొట్టి చంపేసింది. అంతటితో ఆగలేదు.. మృతదేహంపై కూర్చుని కిరాతకంగా ప్రవర్తించింది. ఇటుకలతో భర్త తలను నుజునుజ్జుగా చితకొట్టి నలిగిన తలలోంచి మెదడు బయటకు తీసింది..పోలీసుల కళ్లెదురుగానే మహిళ చేసిన ఈ ప్రవర్తనతో ఖాకీలు సహా అందరూ భయభ్రాంతులకు గురయ్యారు. ఈ దారుణ ఘటన యూపీలోని షాజహాన్‌పూర్‌లో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే..హతోరా గ్రామానికి చెందిన సత్యపాల్ స్టేడియంలో వాచ్‌మెన్‌గా



పనిచేస్తున్నాడు. భార్య సావిత్రితో ఏదో ఒక విషయంలో తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలోనే గురువారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో భోజనం చేస్తూ నీళ్ల కోసం భార్యను అడిగాడు. దాంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ వివాదం తీవ్రస్థాయికి చేరడంతో ఆ మహిళ తన భర్తను ఇటుకతో తలను నలిపి దారుణంగా హత్య చేసింది. అతను చనిపోయే వరకు తలపై కొట్టడం కొనసాగించింది. పోలీసులు వచ్చేసరికి సావిత్రి మృతదేహంపై కూర్చొని భర్త తలలోంచి మెదడు బయటకు తీసి అందరి ముందుకు విసిరి పారేస్తోంది. ఎలాగోలా ఆమెను కంట్రోల్ చేసిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు సిటీ ఏఎస్పీ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. సత్యపాల్‌కు వివాహమై 18 ఏళ్లు దాటింది. మద్యం సేవించి తరచూ భార్యతో గొడవ పడేవాడని, పిల్లలిద్దరూ కొంత దూరంలో ఉన్న మరో ఇంట్లో అమ్మమ్మతో కలిసి ఉంటున్నారని తెలిసింది. ఆ మహిళ మృతదేహం పట్ల అమానుషంగా ప్రవర్తించిన తీరును తెలిపాడు. ఆమె కూడా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నట్టుగా ఉందని, విచారణ జరుగుతోందని చెప్పాడు.

## భారత హాకీ జట్టుకు ఘన స్వాగతం.. అడుగుపెట్టగానే మోగిన డప్పుల మోత..

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 10: పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని సాధించి స్వదేశానికి చేరుకున్న భారత హాకీ జట్టుకు ఘన స్వాగతం లభించింది. పారిస్ నుంచి న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన భారత హాకీ జట్టుకు పూల మాలలు వేసి స్వాగతం పలికారు. క్రీడాకారులు విమానాశ్రయం నుంచి బయటకు రాగానే డ్రమ్ బీట్ మోగడంతో పాటు కొందరు క్రీడాకారులు భాంగ్రా నృత్యంతో సంబరాలు చేసుకున్నారు. అదే సమయంలో, విమానాశ్రయం సమీపంలో గుమిగూడిన ప్రేక్షకులు కూడా భారత ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. ఇప్పుడు ఈ



వేడుకకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పారిస్ ఒలింపిక్స్‌లో అద్భుత ప్రదర్శన చేసిన భారత హాకీ జట్టు 2-1 తేడాతో స్పెయిన్ జట్టును ఓడించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. విశేషమేమిటంటే ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టుకు ఇది 13వ పతకం. అలాగే, 1972 తర్వాత తొలిసారిగా ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టు వరుసగా రెండో పతకాన్ని కైవసం చేసుకుంది.భారత హాకీ జట్టు 1928లో తొలిసారి ఒలింపిక్స్‌లో పతకం సాధించింది. అక్కడి నుంచి మొదలైన పతకాల వేట ఇప్పుడు పారిస్ ఒలింపిక్స్ వరకు చేరింది. ముఖ్యంగా గతసారి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్న టీమిండియా ఈసారి కూడా మూడో స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. దీంతో వరుసగా కాంస్య పతకాలను గెలుచుకుంది.

## వీళ్లకు పోయేకాలం దగ్గరికొచ్చింది..! పంచమి పండుగ వేళ పరిహాసం.....నాగుపాము ముందు కేక్‌పెట్టి ఎగతాళి

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 10: ప్రాచీన మతమైన హిందూమతంలో వ్రతాలు, పండుగలకు విశేష ప్రాధాన్యం ఉంది. ప్రతి పండుగకు దాని ప్రత్యేక ఆచారాలు ఉన్నాయి. ఈ పండుగలలో నాగ పంచమి ఒకటి. శ్రావణ మాసంలోని శుక్ల పక్ష పంచమి తిథి నాడు జరుపుకునే నాగ పంచమిని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ రోజు నాగుపాము పుట్టల వద్దకు వెళ్లి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. కానీ, కొందరు యువకులు మాత్రం భయం, భక్తి లేకుండా, సంప్రదాయ ఆచారాలకు ఏ మాత్రం విలువ ఇవ్వకుండా



నాగరాజు ముందు కేకులు పెట్టి నాగపంచమి జరుపుకున్నారు. అందుకు అనుగుణంగా పాటలు కూడా పాడుతున్నారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. యువకులు చేసిన ఈ విపరీత వైఖరికి పట్ల నెటిజన్లలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.వైరల్ వీడియోలో, కొంతమంది యువకులు నాగుపాము ముందు కేక్ పెట్టి నాగ పంచమిని జరుపుకుంటున్న దృశ్యం కనిపిస్తుంది. పాముకు పాటలు పాడుతూ..జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, మన సంప్రదాయాలను, ఆచారాలను భయం, భక్తి లేకుండా ఎగతాళి చేస్తున్నారు.

### తత్వం బోధపడింది..

## భారత్ మా సన్నిహిత మిత్ర దేశమన్న ముయిజ్జు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 10: “ఇండియా అవుట్” నినాదంతో అధికారంలోకి వచ్చి, చైనా అనుకూల, భారత వ్యతిరేక విధానాన్ని అవలంభించిన మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుకి త్వరగానే తత్వం బోధపడింది. తాజాగా ఆ దేశ అధ్యక్షుడు మాట్లాడుతూ.. “భారత్ ఎల్లప్పుడు సమీప మిత్రదేశాల్లో ఒకటి,



అమూల్యమైన భాగస్వాములు, మాల్దీవులకు అవసరం ఉన్నప్పుడు భారత్ సాయం అందించింది” అని శనివారం అన్నారు. మాల్దీవుల్లోని 28 దీవుల్లో నీటి సరఫరా, మురుగునీటి పారుదల సౌకర్యాలను భారతదేశం లైన్ ఆఫ్ క్రెడిట్ ఫెసిలిటీ ద్వారా ఎగ్జిమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిధులు అందచేసింది. ఈ రోజు ఆ పనులు పూర్తైన సందర్భంగా ప్రెసిడెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమాలు గణనీయమైన ఆర్థిక లాభాలను అందించడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థలను ఉత్తేజపరిచేందుకు మరియు దేశం యొక్క మొత్తం శ్రేయస్సును సమిష్టిగా పెంచడానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్రపతి ఉద్ఘాటించారు. ఈ ప్రాజెక్టులు భారత్‌తో మాల్దీవుల ద్వైపాక్షిక సంబంధాలలో కీలక మైలురాళ్లను సూచిస్తాయని ఆయన హైలైట్ చేశారు.

## “ఆలుగడ్డలు” లంచంగా అడిగిన ఎస్ఐ..

### అసలు ట్విస్ట్ ఏందంటే..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 10: ఉత్తర్ ప్రదేశ్ కన్నౌజ్‌కి చెందిన ఓ ఎస్ఐ లంచం కోరిన ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకు ఆయన ఏం కోరాడంటే.. తనకు లంచంగా “5 కిలోల బంగాళాదుంపలు” కావాలని



బాధితుడిని అడిగారు. అయితే, ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే లంచానికి కోడ్ పదంగా “బంగాళాదుంపల్ని” ఉపయోగించాడు.రామ్ కృపాల్ సింగ్ అనే పోలీస్ సారిఖ్ స్టేషన్ పరిధిలోని భావల్ పూర్ చపున్నా చౌకీలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. ఓ కేసును పరిష్కరించే విషయంలో బాధితుడి నుంచి లంచం డిమాండ్ చేశారు. ఎస్ఐ ఒక రైతు నుంచి 5 కిలోల “బంగాళాదుంపలు” లంచంగా కావాలని కోరాడు, అయితే రైతు 2 కిలోలు ఇచ్చాడు. దీంతో ఆగ్రహించిన ఎస్ఐ తన డిమాండ్‌ని రైతు ముందుంచాడు, చివరకు 3 కిలోలలకు ఒప్పందం కుదిరింది. ఈ సంభాషణలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. డబ్బుల కోసం బంగాళాదుంపల్ని కోడ్ నేమ్‌గా వాడినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. ఎస్‌ఐని సస్పెండ్ చేస్తూ కన్నౌజ్ ఎస్పీ అమిత్ కుమార్ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసుపై శాఖాపరమైన విచారణ కూడా చేపట్టారు. ఎస్‌ఐని దోషిగా తేల్చి, కన్నౌజ్ సీఐ కమలేష్ కుమార్‌కి కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు.

## బ్రెజిల్‌లో కుప్పకూలిన విమానం.. 62 మంది మృతి



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 10: బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 62 మంది దుర్మరణం చెందారు. వోపాస్ లిన్హాస్ ఏరియాస్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం పరన రాష్ట్రంలోని కాస్కవెల్ నుంచి సావో పౌలోలోని గువారుల్హోస్ వెళుతున్నది. ఈ క్రమంలో విన్హెడో పట్టణంలో విమానం కుప్పకూలిపోయింది. విమానంలో 58 మంది ప్రయాణికులతోపాటు నలుగురు సిబ్బంది ఉన్నారని.. అంతా మరణించారని అధికారులు వెల్లడించారు. విమానం ఓ ఇంటిపై కూలిపోయిందని, అయితే నివాసితులు క్షేమంగానే ఉన్నారని చెప్పారు. ప్రమాద ఘటనపై అధ్యక్షుడు లుయాజ్ లులా డిసిల్వా విచారం వ్యక్తం చేశారు. కాగా, విమానం కూలిపోతుండగా స్థానికులు తీసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. విమానం గాలిలో గింగిరాలు తిరుగుతూ చెట్లలోకి పడిపోవడం, పెద్దయెత్తున నల్లటి పొగ ఆవరించడం కనిపించింది.

## ఎదురుతిరిగిన హిందువులు.. బంగ్లా వ్యాప్తంగా నిరసనలు..




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 10: బంగ్లాదేశ్ రిజర్వేషన్ కోటాకు వ్యతిరేకం మొదలైన అల్లర్లు దేశవ్యాప్తంగా హింసాత్మక ఘటనలకు కారణమయ్యాయి. ఈ ఘటనల్లో 500 మందికి పైగా ప్రజలు మరణించారు. చివరకు షేక్ హసీనా తన ప్రధాని పదవికి రాజీనామా చేసి, ఇండియాకు పారిపోయి రావాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే తాత్కాలిక ప్రభుత్వాధినేతగా నోబెల్ విజేత మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడింది. షేక్ హసీనా గద్దె దిగినా కూడా ఆ దేశంలో హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మైనారిటీలైన హిందువులపై దాడులు, అకృత్యాలు చోటు చేసుకున్నాయి. హిందూ ఆలయాలకు నిప్పు పెట్టడంతో పాటు హిందువుల వ్యాపారాలను దోచుకుంటున్నారు. ముఖ్యంగా మహిళల్ని కిడ్నాప్ చేసి అత్యాచారాలకు తెగబడుతున్నారు. ఇదిలా ఉంటే, ఈ అకృత్యాలకు వ్యతిరేకంగా బంగ్లా వ్యాప్తంగా హిందువులు తిరగబడుతున్నారు. పలు ప్రాంతాల్లో కర్రలు, ఆయుధాలు చేతబూని మతోన్మాద శక్తులకు ఎదురుతిరుగుతున్నారు. కొన్ని గ్రామాల్లో గ్రామరక్షక కమిటీలు కూడా ఏర్పడి మూకదాడులకు వ్యతిరేకంగా ఎదురునిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో తమను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడటంపై హిందువులంతా రాజధాని ఢాకాలో వీధుల్లోకి వచ్చారు. దేవాలయాలు ధ్వంసం చేయడంపై నిరసన వ్యక్తం చేశారు. “మైనారిటీలను రక్షించండి” అంటూ నినాదాలు చేస్తున్న వీడియోలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. “మనం ఎవరు..? బెంగాలీ బెంగాలీ” అంటూ నినదిస్తున్నారు. ‘హరే కృష్ణ, హరే కృష్ణ’ నినాదాల మధ్య శుక్రవారం రాజధానిలోని ఒక కూడలిని అడ్డుకోవడంతో నిరసనకారులు శాంతి కోసం విజ్ఞప్తి చేశారు.

## ప్రధాని మోదీ ప్రకటన...దూసుకుపోయిన మార్కెట్..



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ వెబ్ డెస్క్, ఆగస్టు 10: సరిగ్గా 5 రోజుల తర్వాత దేశం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోనుంది. అటువంటి పరిస్థితిలో.. నిన్న ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.. ‘హర్ ఘర్ తిరంగా’ ప్రచారాన్ని నిర్వహించాలని దేశ ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు స్వాతంత్ర్య దినోత్సవం దగ్గర పడిందని, ప్రతి ఇంటిలో త్రివర్ణ పతాకం ఎగరేయాలని కోరారు. ప్రధాన మంత్రి కూడా తన ప్రొఫైల్ పిక్చర్‌ని కూడా మార్చాలన్నారు. త్రివర్ణ పతాకంతో సెల్ఫీలు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటన ప్రభావంతో త్రివర్ణ పతాకాల విక్రయాలు 60-70 శాతం పెరిగాయి.

ప్రధాని విజ్ఞప్తి కారణంగా మార్కెట్ వృద్ధి..

చాలా చోట్ల కార్యక్రమాలు 2-3 రోజుల ముందుగానే ప్రారంభమవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆగస్టు 15కి వారం నుంచి పది రోజుల ముందు త్రివర్ణ పతాకాలు, వాటికి సంబంధించిన వస్తువుల విక్రయాలు పెరుగుతాయి. గత 3-4 రోజుల్లో త్రివర్ణ వస్తువుల విక్రయాలు 60-70 శాతం పెరిగాయి. ఇప్పుడు నిన్న ప్రధాని మోదీ మళ్లీ ‘హర్ ఘర్ తిరంగ అభియాన్’ను అమలు చేయాలని విజ్ఞప్తి చేయడంతో దాని ప్రభావం ఒక్కరోజులోనే 90 శాతం పెరిగింది. ప్రధానమంత్రి ఒక వారం ముందే ఈ విజ్ఞప్తిని చేసి ఉంటే, మరింత మార్కెట్ మరింత దూసుకుపోయేదని తయారీ దారులు అభిప్రాయపడుతున్నారు. దేశం నలుమూలల నుంచి ఆర్డర్లు వస్తుండగా, విదేశాల నుంచి కూడా త్రివర్ణ పతాకానికి ఆర్డర్లు వస్తున్నాయని తెలిపారు. భారతదేశం వెలుపల ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ తదితర దేశాలకు కూడా పంపుతున్నట్లు చెప్పారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
04
ఆదివారం 11 ఆగస్టు 2024

చూసి ముర్వాలే

## మీరు చూపిన ప్రేమకు థ్యాంక్స్: మహేశ్ బాబు



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 10: గత శుక్రవారం సూపర్ స్టార్ మహేశ్ బాబు పుట్టినరోజు కావడంతో ఆయనకు బర్త్ డే విషెస్ వెల్లువెత్తాయి. సినీ, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, అభిమానులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలా బర్త్ డే సందర్భంగా తనపై చూపిన ప్రేమకు తాజాగా ప్రిన్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "మీరు చూపిన ప్రేమ, పంపిన సందేశాలు, ఆశీస్సులకు నేను ఎంతో పొంగిపోయాను. నా బర్త్ డేను మీరంతా ప్రత్యేకంగా, చిరస్మరణీయంగా మార్చారు. ఎల్లప్పుడూ మీరు నాకు ఇచ్చే మద్దతు, చూపే ప్రేమకు కృతజ్ఞతలు. లవ్ యూ ఆల్" అంటూ ప్రిన్స్ ట్వీట్ చేశారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన అభిమానులు ఈ ట్వీట్‌ను తెగ షేర్ చేస్తున్నారు.



### మరోసారి గ్లామర్ మెరుపులు మెరిపించిన 'అఖండ' బ్యూటీ..

## ప్రగ్యా అందాలకు పరేషానే ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 10: తెలుగులో పలు సినిమాలు చేసినా, అనుకున్న స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది అందాల తార ప్రగ్యా జైస్వాల్. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ మరోసారి హాట్ హాట్ ఫోటోలను అభిమానులతో పంచుకుంది.

### 2022 నుంచి శోభితతో నాగచైతన్య లవ్

## శోభిత సిస్టర్ 'సమంత' పోస్ట్ వైరల్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 10: నాగచైతన్య %-% శోభిత ధూళిపాళ ఇటీవల రెండు రోజుల క్రితం నిశ్చితార్థం చేసుకున్న సంగతి తెలిసిందే. గత రెండు రోజులుగా ఈ జంట, వీరి నిశ్చితార్థం ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు తాజాగా ఇంకో రెండు ఆసక్తికర విషయాలు వైరల్ అవుతున్నాయి. శోభిత ధూళిపాళకు ఒక చెల్లి ఉంది. ఆ చెల్లి పేరు కూడా సమంతనే అని తెలియడంతో ఫ్యాన్స్, నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. శోభిత చెల్లి సమంత డాక్టర్ గా పనిచేస్తుంది. ఆల్రెడీ ఆమెకు పెళ్లి అయింది. తాజాగా నాగచైతన్య %-% శోభిత నిశ్చితార్థం ఫొటోలు తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ఆసక్తికర విషయం తెలిపింది. సమంత ధూళిపాళ నిశ్చితార్థం ఫొటోలు పోస్ట్ చేసి 2022 నుంచి ఎప్పటికి.. అని పోస్ట్ చేసింది. దీంతో వీళ్ళిద్దరూ 2022 నుంచి లవ్ లో ఉన్నారు అని డైరెక్ట్ గానే చెప్పేసింది. ఈ విషయం తెలిసి ఇప్పుడు ఫ్యాన్స్, నెటిజన్లు షాక్ అవుతున్నారు. నాగ చైతన్య %-% సమంత 2021లో విడాకులు తీసుకున్నారు. 2022 నుంచి చైతన్య %-% శోభిత లవ్ లో ఉన్నారు అని శోభిత చెల్లి సమంత చెప్పడం, నాగ చైతన్య మాజీ భార్య పేరు సమంత, శోభిత చెల్లి పేరు కూడా సమంత అవ్వడంతో ఈ వార్త వైరల్ గా మారింది. శోభిత చెల్లి సమంతని మీరు కూడా చూసేయండి..





### జంగిల్ అవుట్ ఫిట్‌లో దిశ పటానీ..

## హాట్ ఫోజులతో అందాల ఆరబోత

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 10: బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశ పటానీ తన లేటెస్ట్ ఫోటోలు షేర్ చేసింది. జంగిల్ అవుట్ ఫిట్‌లో ఈ భామ తన అందాల ప్రదర్శనతో కుర్రకారు మతిపోగొడుతుంది.



## మిర్చిలా ఆరియానా మంటలు.. చినిగిన ప్యాంటులో అందాల వడ్డింపు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 10: తెలుగు స్టేట్స్ నుంచి గ్లామరస్ ఫీల్డులోకి పరిచయమైన వారిలో కొందరు మాత్రమే బోల్డుగా వ్యవహరిస్తూ.. భారీ స్థాయిలో ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంటున్నారు. అలాంటి వారిలో ఆరియానా గ్లోరీ ఒకరు. ఈ భామ తాజాగా వదిలిన ఫొటోలను మీరే చూసేయండి మరి!

# నిహారిక నిర్మాతగా ఫస్ట్ సినిమా..

## ఫస్ట్ డే కలెక్షన్లు ఎంతంటే..?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 10: మెగా డాటర్ నిహారిక కొణిదెల పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధ దామోదర్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన మూవీ కమిటీ కుర్రోళ్ళు. నూతన దర్శకుడు యదు వంశీ డైరెక్షన్‌లో ఈ సినిమా రూపుదిద్దుకుంది. సోషల్ మీడియాలో, యూట్యూబ్ లో పాపులర్ అయిన వాళ్లతో పాటు, కొత్త వాళ్లని మెయిన్ లీడ్స్ గా తీసుకొని ఈ సినిమా నిర్మించడం విశేషం. టీజర్, ట్రైలర్, సాంగ్స్ తో అంచనాలను పెంచేసిన ఈ మూవీ ఆగస్టు 9 శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి ఆట నుంచే పాజిటివ్ టాక్‌ను తెచ్చుకుంది. ఫ్యామిలీ ఆడియోన్స్ తో పాటు యూత్ ను ఆకట్టుకుంటోంది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధిస్తోంది. మొదటి రోజున ఈ సినిమా రూ.1.63 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించింది. 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయం చేస్తూ నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకులకు ఆదరించారు. వారాంతాలు అయిన శనివారం, ఆదివారం రోజుల్లో ఈ మూవీ కలెక్షన్లు మరింతగా పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు.

కథ : ఒక ఊరిలో కొంతమంది స్నేహితులు ఉంటారు. చిన్నప్పటి నుంచి కలిసి పెరుగుతారు. ఆ ఊళ్ళో 12 ఏళ్లకు ఒకసారి జాతర జరుగుతుంది. ఫ్రెండ్స్ అంతా ఇంటర్ అయిపోయిన తర్వాత ఒక విషయంలో వాళ్ళల్లో వాళ్లకు గొడవలు వచ్చి విడిపోతారు. ఆ గొడవలతో ఆ సంవత్సరం జాతరలో గొడవలు అవ్వడం, వీళ్ళ ఫ్రెండ్స్ లో ఒకరు చనిపోవడం జరుగుతుంది. దీంతో ఫ్రెండ్స్ అంతా విడిపోయి ఎవరి లైఫ్ లో వాళ్ళు బిజీగా ఉంటారు.

మళ్ళీ 12 ఏళ్ళ తర్వాత అదే జాతరకు ఫ్రెండ్స్ అంతా ఊరికి రావడం, జాతరలో ఓ సమస్య ఉండటం, అదే సమయంలో ఊరి పంచాయితీ ఎన్నికలు ఉండటం జరుగుతాయి. మరి ఈ ఫ్రెండ్స్ మధ్య అసలు గొడవలు ఎందుకొచ్చాయి, వీళ్ళు 12 ఏళ్ళ తర్వాత అయినా కలిసారా? మళ్ళీ ఆ ఊరి జాతరని ఈ ఫ్రెండ్స్ జరిపించారా? ఎన్నికల్లో ఎవరు గెలిచారు అనేది తెరపై చూడాల్సిందే.






## నాజూకైన నడుముతో యూత్‌కు వల....

## అనుపమ లేటెస్ట్ పిక్స్ చూస్తే అంతే.. ?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 10: మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన ఫోటోలు షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా శారీలో ఫోటోలు షేర్ చేసి అందరినీ ఫిదా చేస్తోంది.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.